జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు : 10



మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా

# బ్యాంకు గ్యారంటీ సమర్పించాలి

రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి వారి మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో రైస్ మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ గ్యారంటీ సమర్పించుకుంటే వారికి ధాన్యము కేటాయించడం జరగదని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఖరీఫ్, రబీ 2024-25 సీజన్‌లలోని సి ఎం ఆర్ పురోగతిని సమీక్షించి, గడువులోగా డెలివరీలను వేగవంతం చేయాలని సూచించారు. సి.ఎం.ఆర్ బకాయిలు ఎక్కువ ఉన్న మిల్లర్లందరు మిల్ ను రెండు షిఫ్టులో అనగా రోజుకి 16 గంటలు ఆపరేట్ చేయాలని వాటికి సంబందించిన కరెంటు బిల్ లను వెరిఫై చేసి రిపోర్ట్ లను పంపాలని

# బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బతుకమ్మ వేడుకలను పూజలు నిర్వహించి ప్రారంభించారు. అదేవిధంగా వివిధ శాఖల మహిళ సిబ్బందితో పాల్గొని బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం తో పాటు బతుకమ్మ వేడుకల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , గనులు భూగర్భ శాఖ, పబ్లిక్ హెల్త్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలు దిగ్విజయం చేశారు.



# హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకోవాలి

పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి, సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో సత్య సాయి హాస్పిటల్స్ (సిద్దిపేట జిల్లా) సహకారంతో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారుల ద్వారా గుర్తించిన కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ (పుట్టుకతో వచ్చే హృద్రోగ సమస్యలు) పై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్.బి.ఎస్. కె సిబ్బంది హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.



# గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంగళవారం రెండవ రోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తుల చే పల్లకి సేవ,దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం, పెద్ద మంగళహారతి, ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎస్వీ ఆర్ స్కూల్ విద్యార్థులచే అష్టలక్ష్మీ, లలిత సహస్రనామ పారాయణం అందరినీ ఆకట్టుకుంది .ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

## మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన

### రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాటల్లోనే ప్రజాపాలన.. చేతల్లో రాజరికపు పాలన నడుస్తోందని మల్లేశ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో క్యామ మల్లేశ్ మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తేనే ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రంలో స్థానికసంస్థల గడువు ముగిసినా ఎన్నికలు పెట్టలేదు. అడవిబిడ్డ సీతక్క పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా ఉన్నారు. 20 నెలలు నుంచి ఎన్నికలు పెట్టలేని అసమర్థ స్థితిలో సీతక్క ఉన్నారు. మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలి అని మల్లేశ్ డిమాండ్ చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవీకాలం ముగిసింది. ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి సామంతరాజులను నియమిస్తారా. ప్రభుత్వంలో అసమర్థ మంత్రులుగా ఉండి ఏం చేస్తారు?? గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలకు ప్రోటోకాల్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు అని క్యామ మల్లేశ్ హెచ్చరించారు.తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్‌లో సీనియర్ మంత్రి. నలుగురు ముఖ్యమంత్రుల దగ్గర మంత్రిగా తుమ్మల వున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఒక్క బీజేపీలోనే చేరలేదు. సహకార సంఘాలకు ఆరు నెలల పదవీకాలం పొడిగించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో ఛైర్మన్‌ను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తుమ్మల నాగేశ్వరరావుకు మేము సలహాలు ఇచ్చే స్థితిలో లేము. హైకోర్టుకు వెళ్తే పాతవారిని చైర్మన్లుగా కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. నిజంగా మీరు మొగోళ్ళు అయితే ఎన్నికలు పెట్టండి. క్యాబినెట్‌లో ఉన్న కొంతమంది మంత్రులు నాకు తెలియదు అని మల్లేశ్ ఎద్దెవా చేశారు.సర్పంచుల్లో 51.5 శాతం బీసీలు వున్నారు. ఎంపీటీల్లో 50.5 శాతం బీసీలు వున్నారు.

## యువకుడితో గడిపి..అంతలోనే...

**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. కుటుంబాలను రోడ్డుకు ఈడ్చుతాయి. కొన్నిసార్లు హత్యలకు సైతం వెనుకాడటం లేదు. యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ అనుకోకుండా ఆత్మహత్య చేసుకుంది. వివాహిత ఉరేసుకుంటున్నది తన ఇంట్లో కావడంతో చుట్టుపక్కల వారిని సాయం అడగలేకపోయాడు. జాప్యం జరగడంతో వివాహిత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ లోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగింది.నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా రెడ్యాలకి చెందిన 38 ఏళ్ల మహిళకు వివాహమై, ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె ఇంటి సమీపంలోని నాగోలులోని అంధుల కాలనీలో బానోత్ అనిల్ నాయక్ (24)తో ఆమెకు పరిచయం ఉంది. ఈ నెల 20న మహిళ తన మూడేళ్ల కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్తున్నానని చెప్పి అనిల్ వద్దకు వెళ్లి గడిపింది. మరుసటి రోజు, అంటే సెప్టెంబర్ 21 రాత్రి వరకు అనిల్, వివాహిత కలిసే ఉన్నారు. రాత్రి అనిల్ కూరగాయలు తెచ్చేందుకు బయటకు వెళ్లొచ్చాడు. ఇంటికి వచ్చి చూడగా బాత్రూమ్‌లోకి వెళ్లి వివాహిత గడియ పెట్టుకుంది. తలుపు తీయమని యువకుడు పదే పదే అడిగినా ఎలాంటి స్పందన రాలేదు. అతను వెంటిలేటర్ నుండి చూడగా హ్యాంగర్‌కు చీరతో ఉరేసుకుంటున్నట్లు గమనించాడు. తర్వాత, తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే వివాహిత చనిపోయి వేలాడుతూ ఉంది. ఇతరులను పిలిస్తే తమ రిలేషన్ బటయ పడుతుందని ఒక్కడే కాపాడే ప్రయత్నం చేయగా, ఆలస్యం కావడంతో మహిళ ప్రాణాలు దక్కలేదు. వివాహిత చనిపోయిందని తన ఇంట్లో కనుక భయంతో యువకుడు అనిల్ ఆత్మహత్య చేసుకోవాలని భావించాడు. ఈ క్రమంలో కత్తితో చేయి కోసుకున్నాడు. కానీ మృతురాలి మూడేళ్ల కుమారుడు ఏడుస్తూ కనిపించడంతో తన నిర్ణయం మార్చుకున్నాడు. వెంటనే చేతికి కట్టు కట్టుకుని పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగింది చెప్పాడు. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు నాగోలులోని పీఎస్ ఎదుట బైఠాయించారు. వివాహితను హత్య చేసిన అనిల్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ వార్షిక బ్రహ్మోత్సవాలలో మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని కుర్మామావతారంలో దర్శనమిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, బ్రాహ్మణులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి నిర్వహించిన వృక్ష వాహన సేవలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని స్వామివారికి హారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు డివి చారి, వంశీ జోషి, బిఆర్ఎస్ నాయకులు గోవింద్ రావు, గాల్ రెడ్డి,నేతాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతారంలో గాయత్రి మాత ప్రత్యేక పూజలు



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** తాడూరు మండలంలోని అంతారం గ్రామంలోనిఆంజనేయస్వామ సహిత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం 2వ, రోజు గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజాలను గ్రామ పురోహితులు పుచ్చ అనురూప్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అత్యంత శక్తి గల గాయత్రి మంత్రాన్ని నిత్యం స్మరణ చేయడం పుణ్యఫలితం అనురూప్ శర్మ అన్నారు. పాల్గొన్న భక్తులందరికీ ఆశీర్వచనంచేసి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. భవాని అమ్మవారి దీక్ష పొందిన స్వాములు, గ్రామ యువకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కులగణన లెక్కలు చెప్పండి

**హైదరాబాద్ :** కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసే కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలోని కుల గణన సర్వే పూర్తి వివరాలు బయటపెట్టడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఉన్న చోట రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ప్రకటించే లోపే కులగణన సర్వే వివరాలు వెల్లడించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హడావిడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తే బీసీలకు అన్యాయం చేసినట్టే అని వ్యాఖ్యానించారు. గ్రామపంచాయతీల వారీగా కుల గణన వివరాలు వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకోవాలి

- సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి, సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో సత్య సాయి హాస్పిటల్స్ (సిద్దిపేట జిల్లా) సహకారంతో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారుల ద్వారా గుర్తించిన కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ (పుట్టుకతో వచ్చే హృద్రోగ సమస్యలు) పై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్.బి.ఎస్. కె సిబ్బంది హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 36 మంది పిల్లలకు హృద్రోగ పరీక్షలు నిర్వహించగా, వారిలో 15 మందికి హృదయ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి త్వరలోనే సిద్దిపేట జిల్లా సత్యసాయి హాస్పిటల్లో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సత్యసాయి ఆసుపత్రి హృద్రోగ వైద్యుడు డా. జగన్నాథ శర్మ మాట్లాడుతూ కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ అనేది పిల్లలు పుట్టినప్పటి నుంచే హృదయంలో ఉండే నిర్మాణ లోపం వల్ల వస్తుందని, ఇది హృదయంలోని రక్తనాళాలు, వాల్వులు లేదా



గోడలలో ఉండే లోపాల వల్ల రక్తప్రసరణ సక్రమంగా జరగకపోవడం వలన ఉత్పన్నమవుతుందనీ అన్నారు. లక్షణాలు శిశువు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వేగంగా అలసిపోవడం,పెరుగుదల మందగించడం, పెదవులు, గోళ్లు నీలి రంగులోకి మారడం (సయానోసిస్) వంటి లక్షణాలు ఉన్నాయన్నారు. చికిత్స స్వల్ప లోపాలు ఉన్నవారికి సాధారణ మందులు లేదా పర్యవేక్షణ సరిపోతుంది. తీవ్రమైన లోపాలు ఉన్నవారికి శస్త్రచికిత్స అవసరం అవుతుంది. సమయానుకూలంగా చికిత్స పొందితే పిల్లలు ఆరోగ్యంగా సాధారణ జీవితం గడపగలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లావాని పట్టా, ఫారెస్ట్ భూములకు పంట రుణాలు ఇవ్వాలి.

వర్ధ పర్వతాలు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.




**కొల్లాపూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆఫీస్ లో మండల కమిటీ సమావేశం ఎంపీ సలీం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధ పర్వతాలు.ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ భూములకు పంట రుణాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లాలో ఎక్కువ శాతం గిరిజనులు ఫారెస్ట్ భూములను నమ్ముకొని వ్యవసాయం చేస్తా ఉన్నట్టు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల రుణాలు ప్రభుత్వం ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుంది కానీ ఆచరణలో ఎక్కడ ఫారెస్ట్ భూములకు అంటా రుణాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెట్టుబడే సహాయనికైనా పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు అసైన్డ్ భూముల్లో కూడా అంటారు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు కొల్లాపూర్ ప్రాంతంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి ఆ సమస్యలను పరిష్కరించడంలో అధికార పార్టీ ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతంలో జిల్దార్ తిప్పా చెరువుకు కేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా లేదా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని ఆయన అన్నారు సింగోటం గోపాల్దిన్నె రిజర్వాయర్ని త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ధరణి పోయి భూభారతి వస్తే భూ సమస్యలన్నీ పరిష్కారమైతావని అనేక ప్రగల్భాలు పలికిన పాలకులు నేడు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఏ ఒక్క సమస్యను పరిష్కరించే విధంగా భూభారతి లేదని ఆయన అన్నారు అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసత్పూర్ ఎర్రగుంట భూములు రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఈ మండలంలో నెలకొన్న ప్రజాసమస్యల్ని పరిష్కరించే దాంట్లో స్థానిక మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన అన్నారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో .సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ, జిల్లా కమిటీ సభ్యులు తారా సింగ్, మండల కమిటీ సభ్యులు బాల పేరు, అశోక్, కిరణ్ కుమార్, రామకృష్ణ, మధు, నాయకులు హనుమంతు, గోపాల్, శీను, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## మహేష్ కు మెరుగైన వైద్యం అందించండి..

మాజీ ఎమ్మెల్యే ఆల




**దేవరకద్ర సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని డోకూరు గ్రామానికి చెందిన మహేష్ ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాదులోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు...విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి బాధితున్ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆయన కోరారు.

## బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు




**(ప్రజా జ్యోతి) సెప్టెంబం/23/2025/**తంగిడిగి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక మారెమ్మ దేవాలయ ప్రాంగణంలో గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీని గ్రామ పంచాయతీ సెక్రటరీ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పిల్లలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకోని రావాలని మరియు బాల్య వివాహాలు చేయకూడదని, పిల్లలను పనులకు పంపకూడదని, ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న పథకాలు సేవల గురించి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వీరేష్, శ్రావణ్ కుమార్, సంతోష, వెంకటేష్ గౌడ్,అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధి పనులకు కమిటీ ఆమోదం



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళ వారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రింది పేర్కొన్న పలు తీర్మానాలను ఆమోదించారు. అడ్డకల్ శాఖా గ్రంథాలయ కొత్త భవనం భవనాన్ని నిర్మించుటకు సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ టీ ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి ల తో అంచనాలు తెప్పించుకొని సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖ వారి నుండి పరిపాలన అనుమతి పొందిన తర్వాత నిర్మాణం చేపట్టవలెనని, కావున ఈ పద్దు క్రింద 2025-26 వ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1.00 కోటి ఖర్చు చేయుటకు ప్రతిపాదించనైనది. అదేవిధంగా ఆన్ డిమాండ్ పుస్తకాలు కొనుగోలు చేయుటకు ఖర్చు రూ.3.60 లక్షలు. గ్రంథాలయాలకు ఫర్నీచర్ కొనుగోలు చేయుటకు ఖర్చు రూ.3.00 లక్షలు.పౌర పఠన మందిరాలు (పబ్లిక్ రీడింగ్ రూమ్స్ ) ఏర్పాటు:రూ. 10.00 లక్షలు మొదలగు తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్ మరియు జిల్లా గ్రంథాలయ పాలకవర్గ సభ్యులు డిపి అర్ ఓ శ్రీనివాస్, డి ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

-ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి
-పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత,రికార్డ్స్ మెంటేనేన్స్,సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలన
-పిర్యాదు దారులతో గౌరవంతో మెలుగుతూ వారి సమస్యల పై తక్షణమే స్పందించాలి జిల్లా ఎస్పీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 23:** వార్షిక తనిఖీల్లో భాగంగా గద్వాల జిల్లా ఎస్పీ మంగళవారం రోజున శాంతి నగర్ పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు.ఎస్పీకి శాంతి నగర్ పోలీసు వారు గౌరవ వందనం నిర్వహించారు. డీఎస్పీ,సిఐ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను ఎస్పీ నాటారు అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్,స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు.సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి,అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ లుగా గుర్తించి,పగలు, రాత్రి డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు.విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని,గ్రామ పెద్దలతో యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిదిలో గల రౌడీ, సస్పెక్ట్ హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డు లో నమోదు చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని,సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు,సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు,పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ,ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని,డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్,టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య,టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్,సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్,సిఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని,అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది,ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ. .విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు.ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని,పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు.విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు.పోలీస్ స్టేషన్,రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీ లలో ఎస్పీ వెంట గద్వాల డిఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సిఐ టాటా బాబు,ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## ఆయుర్వేద వైద్యానికి మూలపురుషుడు ధన్వంతరి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యం లో ధన్వంతరి జయంతి మరియు 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ సురేష్ చౌహాన్ మరియు జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఆదిశేషయ్య మరియు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫహీం మార్గదర్శకత్వంలో కిషన్ నగర్లో ధన్వంతరి జయంతి మరియు 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ధన్వంతరి పూజ నిర్వహించి వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. సుమారుగా 80 మంది వరకు రోగులకు వైద్యులు పరీక్షించి ఆయుర్వేద మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ చతుర్వేది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సురేష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యానికి మూలపురుషుడైన ధన్వంతరిని పూజించే రోజు ఈ పండుగ అని ఈ సందర్భంగా ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ధన్వంతరిని ప్రార్థిస్తారు, ఇది ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ రోజున వైద్యరంగ నిపుణులు, ప్రజలు ధన్వంతరిని పూజించి, వ్యాధుల నుండి విముక్తి పొందాలని ఆకాంక్షిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆయుర్వేద ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో దాని ప్రాముఖ్యతను హైలైట్ చేసింది, దాని ప్రయోజనాలు మరియు ఔచిత్యం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. నిపుణుల చర్చలు మరియు పరస్పర చర్యల నుండి హాజరైన వారు ప్రయోజనం పొందారు. ఈ వేడుకకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ పట్టాబి, ఎస్ సి ఎస్ చంద్రయ్య, ఎం ఎం ఓ శాబాజ్, మరియు యోగా బోధకులు అన్వర్ మరియు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద రెండు గేట్ల ద్వారా నీటి విడుదల..



**దేవరకద్ర సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని మధ్యతర హ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద మంగళవారం అధికారులు రెండు గేట్లు ఓపెన్ చేశారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నందుకు ప్రాజెక్టులో రోజు రోజుకు నీటిమట్టం పెరగడం వల్ల అధికారులు గేట్లు ఓపెన్ చేయడం జరిగింది. ప్రాజెక్టు కింద ఉన్న ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. దసరా సందర్భంగా సాగర్ కు సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టు వద్ద ఎవరు కూడా సెల్ఫీ ఫోటోలు దిగరాదని అధికారులు సూచించారు.

## రెండో రోజు గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం



**జడ్చర్ల, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2వ రోజు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత అఖండ తేజోమయి అయిన వేదమాత శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి అభిషేకం, అష్టోత్తరాలు, నీరాజనా మంత్రపుష్పాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్ గౌతమి ప్రియాంక దంపతులు, గుండు చంద్రశేఖర్, భక్తులు గజగౌని రమేష్ గౌడ్ సుప్రియ దంపతులు, రమాదేవి, మానస, రుత్విక, పావని, ఉమావతి, భక్తులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రెండవ రోజు గాయత్రి మాత అవతారం



**పెబ్బేరు సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి ):** పెబ్బేరు పట్టణంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో పెబ్బేరు తొగటవీర క్షత్రియుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండవ రోజు సకల విద్యలకు ఆదిదేవత శ్రీ గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు మనకు దర్శనమిచ్చారు.ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు పెద్దికోట్ల ఈశ్వరయ్య దంపతులు,బలుపాల సుధాకర్ దంపతులు,బలపాల రమేష్ దంపతుల, రంగం అజయ్ దంపతులు,రంగం మధు దంపతులు ఇ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు శ్రీ గాయత్రి దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కమిటీ తరపున కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తోగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు.





**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)**చిన్నంబావి మండల కేంద్రంలోని రత్నగిరి కాలనీలో మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ తండ్రి పసుపుల ఈదన్న (62) సోమవారం సాయంత్రం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈదన్న పార్థివదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి, జంగ బీచుపల్లి యాదవ్, ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్, పెబ్బేటి తేజారెడ్డి, మహాదేవ్ గౌడ్, వడ్డెమాన్ బిచ్చన్న, రాజకుమార్ నాయుడు, జ్యోతిగౌడ్, కంది మద్దిలేటి, ఉమేష్ నాయుడు, తగరం కల్లుశ్రీను, వడ్డెమాన్ విష్ణువర్మ, డి.ఎన్. కృష్ణ, మందడి కృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదన్న పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసంతప్తులను ఓదార్చి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బతుకమ్మ వేడుకలను పూజలు నిర్వహించి ప్రారంభించారు. అదేవిధంగా వివిధ శాఖల మహిళ సిబ్బందితో పాల్గొని బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం తో పాటు బతుకమ్మ వేడుకల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , గనులు భూగర్భ శాఖ, పబ్లిక్ హెల్త్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలు దిగ్విజయం చేశారు.

## బ్యాంకు ఖాతాదారులు కేవైసీ అప్డేట్ చేసుకోవాలి ఎల్ డిఎమ్:



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహబూబ్నగర్ జిల్లా ఎల్ డి ఎమ్ చంద్రశేఖర్ ఏస్ బి ఐ నంచర్ల బ్రాంచ్ మేనేజర్ మాణికేశ్వరి ఆధ్వర్యంలో ఏస్ బి ఐ బ్యాంకు ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ ఎల్ డి ఎమ్ చంద్రశేఖర్ ఏస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ మాణికేశ్వరి మాట్లాడుతూ ఏస్ బి ఐ బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఖాతాదారులకు సూచించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి కేవైసీ అప్డేట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఖాతాదారులకు కేవైసీ అప్డేట్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏస్ బి ఐ ఖాతాదారులు ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ ,చిరునామా, వంటి వివరాలు మార్చుకున్నట్లయితే తప్పనిసరిగా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులో ఎలాంటి మార్పులు జరగనట్లయితే స్వీయ ప్రకటన ద్వారా ఎస్బిఐ బ్రాంచ్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కేవైసీ అప్డేట్ కోసం ఆధార్ /ఓటర్ గుర్తింపు కార్డు/ఎన్ఆర్ఈజీఏ జాబ్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/పాస్ కోర్టు వంటి గుర్తింపు కార్డులతో దగ్గరలోని ఏస్ బి ఐ బ్రాంచ్ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ మేనేజర్ శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే ఎమ్ నారాయణ, గోపాల్ రెడ్డి, ఈసా బాస్రవి, గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ మాత అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ (ప్రజా జ్యోతి డివిజన్):**దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ గాయత్రీ మాతగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి,రవి, చైతన్య,ప్రద్యుమ్నులు విశేష పూజలు హెూమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాన్నము నివేదన చేశారు. మంగళవారం పూజా దాతలు పల్లా ఈశ్వరయ్య,పల్లా నర్సింహయ్య,గణేకల్ వీరేష్ దంపతులు పూజలు నిర్వహించారు.సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పనులు త్వరగా పూర్తి చెయాలి

: రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఓటర్ జాబితా పనులు త్వరగా పూర్తి చెయాలని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం భారత్ మాల రోడ్ భూసేకరణ పనుల నిమిత్తం మహబూబ్ నగర్ రూరల్, దేవరకద్ర, చిన్న చింత కుంట, కౌకుంట్ల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఓటర్ జాబితా పరిశీలన ఇతర రెవెన్యూ అంశాల గురించి వివరాలు అడగడం తోపాటు తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి పనులు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## డెంగ్యూ మలేరియా వ్యాధులపై అవగాహన



**పెబ్బేరు సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశల మేరకు మంగళవారం రోజున పెబ్బేరు మున్సిపాలిటీలోని 1వ వార్డు లో డెంగ్యూ,మలేరియా వ్యాదుల నివారణ అవగాహన,డ్రై డే కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి నిర్వహించడం జరిగినది. విషయమై మునిసిపల్ కమిషనర్ ఖాజా అరీఫుద్దీన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో,కుండలలో,టైర్ లలో, కులర్ లలో,పూల కుడిలలో నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.సీజనల్ వ్యాదులు రాకుండాగా త్రాగునీటి ని వేడి చేసి త్రాగలని సూచించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్,జవాన్ రాజు,మున్సిపల్ సిబ్బంది,ఆశ వర్కర్లు కాలనీ వాసులు పాల్గొన్నారు

# మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలి

: రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి వారి మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో రైస్ మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ గ్యారంటీ సమర్పించుకుంటే వారికి ధాన్యము కేటాయించడం జరగదని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఖరీఫ్, రబీ 2024-25 సీజన్‌లలోని సి ఎం ఆర్ పురోగతిని సమీక్షించి, గడువులోగా డెలివరీలను వేగవంతం చేయాలని సూచించారు. సి.ఎం.ఆర్ బకాయిలు ఎక్కువ ఉన్న మిల్లర్లందరు మిల్ ను రెండు షిఫ్టులో అనగా రోజుకి 16 గంటలు ఆపరేట్ చేయాలని వాటికి సంబందించిన కరెంటు బిల్ లను వెరిఫై చేసి రిపోర్ట్ లను పంపాలని పౌర సరఫరాల శాఖ డి.టి.లను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ డి.టి.లకు సి ఎం ఆర్ ని ప్రతి రోజు మిల్లు యొక్క కెపాసిటీ ప్రకారం డెలివరీ చేపించేలా వారికి టార్గెట్



ని నిర్ణయించడం జరిగింది. ఏ మిల్లులో అయినా ధాన్యము విషయం లో తేడా వస్తే సంబంధిత ఎన్ఫోర్స్ మెంట్ డి.టి లపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పూర్వసరఫరాల అధికారి గంప శ్రీనివాస్, మరోసారిపల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్, పూరసరఫరా శాఖ డీ.టి.లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

-200 మందికి పైగా ఉచిత మందుల పంపిణీ

-జిల్లా వైద్యాధికారి రవికుమార్ నాయక్

-ప్రజలు ఉచిత సేవలను వినియోగించుకోవాలి

-డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్. శేఖర్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 23ప్రజా జ్యోతి** ధన్వంతరి జయంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో మంగళవారం ఆయుర్వేద ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఉచిత ఆరోగ్య ఈ శిబిరాన్ని డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్.శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలు జిల్లావాసులు ఉపయో గించుకోని ఆరోగ్యాంగా ఉండాలన్నారు .ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్, జనరల్, గైనకాలజీ ప్రసూతి సర్జరీలు నిర్వహిస్తున్నామని అన్నారు .ప్రత్యేక ఆయుర్వేద శిబిరంలో ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్యులు 200 మంది రోగులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి దీర్ఘ కాలిక రోగాలు, కీళ్ళ వాతం, మధుమేహం, రక్తపోటు,వంటి రోగాల కు మందులు పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ వైద్యసేవలకు ఆది దేవుడు ధన్వంతరుడని అన్నారు.జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న ఆయుర్వేదిక్ 20,యునాని 8,హోమియోపతి



విభాగాలలో వైద్యులు డిస్పెన్సరిలో ప్రభుత్వ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా డాక్టర్స్,ఆయుష్ ఫార్మసిస్టుల తో ఆరోగ్య సేవలు అందిస్తున్నారని,గ్రామీణ,గిరిజన, పట్టణ ప్రజలు సోమవారం నుండి శనివారం వరకు ఆయుష్ ఆరోగ్య సేవలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ గోపాల్ నాయక్, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్, డాక్టర్ అజర్ అహ్మద్,డాక్టర్ భాను ప్రకాష్,డాక్టర్ షాబజ్ మాలిక్, ఆయుర్వేద ఫార్మసిస్ట్ లు పలుస మురళి కృష్ణ గౌడ్,వెంకట్ స్వామి, యోగా సాగర్,అంజలి, బాబా సిబ్బంది, వివిధప్రాంతాల రోగులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుంది

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**కల్వకుర్తి,సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో సబ్సిడీపై వేరే శనిగ విత్తనాలను రైతులకు పంపిణీ చేసి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వర్షాలు పుష్కలంగా కురుస్తున్నాయని ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు సబ్సిడీ మీద అంతంత మాత్రంగా విత్తనాలు అందించారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా విత్తనాలు అందజేయడం హర్షనీయమన్నారు. రైతుని రాజు చేయాలని లక్ష్యంతో రైతులకు పెద్దపీట వేసిందన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని కోరారు. విత్తనాలతో పాటు ఎరువులు కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మనిల సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కొండల్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి యూనియన్ బ్యాంక్.

బ్యాంకు వినియోగంలో ఉన్న ప్రజలకు తీరని కష్టాలు.




**కొల్లాపూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి.**కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంక్. బ్యాంకు కస్టమర్ల సమస్యలను పరిష్కరించడం లేదు సమస్య ఉంటే ప్రజలకు వివరించడం లేదు. పెంట్లవెల్లి లో బ్యాంకు వినియోగంలో ఉన్న ప్రజలకు తీరని కష్టాలు.రోజులకొద్దీ వేచి ఉండే పరిస్థితి.గత కొంతకాలం క్రితం మేనేజర్ లేక ఇబ్బందులు.ఏ సమస్య గురించి అడిగినా ప్రజలకు అందుబాటులో పూర్తి సమాచారం ఇవ్వని అధికారులు. ధనవంతులకు ఉండే సౌకర్యాలు ఉంటాయి సమాచారాలు ఇస్తారు సామాన్య ప్రజలకు సమాచారం సౌకర్యాలు ఇవ్వని యూనియన్ బ్యాంక్ ఇలాగే ఉంటే ప్రజలు పై బ్యాంకు అధికారులకు కష్టమర్ల సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే ఆర్బిఐ కి ఫిర్యాదు చేయబడుతుంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## క్రీడలతో యువతలో ఉత్సాహం

సీఐ నాగార్జున




**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ) :** క్రీడలు యువతలో ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని సి ఐ నాగార్జున అన్నారు. మంగళవారం స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాల జయప్రకాశ్ నగర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, జిల్లా యువజన అధికారి కోట నాయక్ లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యం అని తెలిపారు. జిల్లా యువజన అధికారి కోటా నాయక్ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొన్నాలని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. మై భారత్ పోర్టల్ లో యువత రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఎస్.ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ యువత మద్యం, డ్రగ్స్ కు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మాదకద్రవ్యాలను స్వీకరించే వారి పై చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయి అని నేరాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విజేతలకు బహుమతులు,ప్రశంస పత్రాలు ,అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్,కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య,వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ సేవా బృందం సభ్యులు హర్షిత్,కళాశాల లెక్చరర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.